విశాలాంధ్ర కృష్ణా జిల్లా

'18న పరుచూరి వర్ధంతి'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి గ్రామానికి చెందిన ప్రజా నాట్యమండలి కళాకారుడు, కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ పరుచూరి చెన్నకేశవరావు 20వ వర్ధంతి వేడుకలు పెదపూడిలోని చలసాని కాంచనరావు సీపీఐ కార్యాలయంలో ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీత రావు తెలిపారు. ఆయన కుమారుడు పామర్రు నియోజకవర్గ కమిటీ సభ్యులు పరుచూరి అజయ్‌కుమార్ పర్యవేక్షణలో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంచాయతీ కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న మేడికొండ బాలస్వామి (67) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. పదవీ వరమణ అనంతరం కాంట్రాక్ట్ ఉద్యోగిగా, పంచాయతీ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం పూర్తి స్థాయిలో విధులు నిర్వహించి ఇంటికి వెళ్ళిన అనంతరం గుండెపోటు రావడం నిమిషాల వ్యవధిలోనే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విధి నిర్వహణలో బాలస్వామి అందరితోనూ కలివిడిగా ఉంటూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. మృతి చెందిన బాల స్వామికి భార్య, ఇద్దరు కుమారు కాగా, మృతి చెందిన బాలస్వామి మృతదేహాన్ని శనివారం సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఇంచార్జ్ ఎం.పి.డి.వో పి శైలజా కుమారి, కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చెరువులోకి వెళ్లిన ద్విచక్ర వాహనం.. ఇద్దరు మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెద్దరాయుడు తోట గ్రామపంచాయతీ పరిధిలో మలుపులోని చెరువులోకి అదుపుతప్పిన మోటార్ బైక్ వల్ల ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం ఎస్. ఎన్. గొల్లపాలెం కి చెందిన కొమ్ము కార్తీక్, నడిపూరు కు చెందిన ఎర్రగడ్డ జాన్.లు మోటర్ బైక్ పై కాజ గ్రామ శివారు మండపాలెం కు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. రెండు రోజుల క్రితం రాత్రిపూట వీరిద్దరు బంధువుల ఇంటికి వెళుతుండగా జరిగిన ఈ సంఘటన శనివారం ఉదయం శవాలు చెరువులో కనబడడంతో పాటు దుర్గంధం కూడా వెదజల్లుతుండడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందజేశారు. కూచిపూడి ఎస్సై డి సందీప్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-కూచిపూడి : రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం (కూచిపూడి), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (మొవ్వమండలం)లో సంయుక్త ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా శనివారం మహిళలకు నిర్వహించిన రంగవల్లుల పోటీలకు విశేషాలు ఏమిటి స్పందన లభించింది. పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన పోటీలకు ఈ పోటీలకు వందమందికి పైగా మహిళలు అత్యుత్సాహంతో పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సాగగా సంజీవిని వైద్యం వ్యవస్థాపకులు కూచిభొట్ల ఆనంద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమకుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, వైద్యాలయం సిబ్బంది, వైద్యాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా మాటూరి కృష్ణ కళ, కనపర్తి వెంకట్ వ్యవహరించారు.

వృద్ధ చేనేత కార్మికులకు స్ఫూర్తి ఫౌండేషన్ సంక్రాంతి కానుక.

విశాలాంధ్ర-గూడూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా కప్పలదొడ్డి పేద, నిరుపేద వృద్ధ, దివ్యాంగులకు స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆర్థిక సౌజన్యంతో 50 కుటుంబాలకు సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం బూసం లోకనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పేరిశెట్టి నాగరవి, లైబ్రరీసైన్స్ అధ్యాపకులు, బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల పెడన పాల్గొని స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆశయం, ఆలోచన మంచిదని నిరుపేద చేనేత కార్మికులను అక్కున చేర్చుకుని ఇంతమందికీ సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకులు ఇచ్చారు.

'విశాలాంధ్ర-2023' క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : స్థానిక విశాలాంధ్ర ప్రాంతీయ కార్యాలయంలో శనివారం ప్రముఖ తెలుగు దినపత్రిక విశాలాంధ్ర ప్రచురించిన 2023 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడకు చెందిన శ్రీనిధి కంప్యూటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కాలమిస్ట్ పల్లపు సాయి ప్రభావతి నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సంధర్బం గా ఆమె మాట్లాడుతూ ఈ క్యాలెండర్ ఇతర క్యాలెండర్లకు భిన్నంగా ప్రకృతిపరమైన దృశ్యాలతో సర్వాంగసుందరంగా ముద్రించటం ముదావహమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు విశాలాంధ్ర పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

V.V.INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521356, Krishna Dist., A.P.
Ph. 08674-274649, 9848779133, 9542894455; www.vvipsgudlavalleru.ac.in

Notification for B.Pharmacy Admissions under Category - B seats for Academic Year 2022-23

Applications are invited from eligible candidates for admission into I B.Pharmacy under **'B' Category seats** for th academic year 2022-23. Application forms can be downloaded from www.vvipsgudlavalleru.ac.in or collected from the college office from 17th to 22nd January, 2023. Filled in applications along with required enclosures shall be submitted at the college office on or before **22.01.2023** by 4.00 P.M. The eligibility and admission will be as for the Government Orders. **Annual Tuition Fee Rs.90,000/-.**

VVIPS/Advt./2023, dt. 14-1-2023. Secretary & Correspondent

జీఓ-1ను రద్దు చేయాలి

నల్లజీఓ ప్రతులను కూచిపూడిలో తగలబెట్టిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఇచ్చిన పిలుపుమేరకు పామర్రు నియోజకవర్గంలోని కూచిపూడి-పెదపూడి సీపీఐ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నల్ల జీఓ-1 ప్రతులను దహనం చేసి తమ నిరసన తెలిపారు. న్యాయస్థానం ఇచ్చిన సూచనలతో ఈ జీవోను రద్దు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీ సభ్యులు పరుచూరి అజయ్ కుమార్, సీపీఐ మొవ్వ మండల కార్యదర్శి చెరుకు శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు.

అఖిలపక్షం నిరసన సెగలు

విశాలాంధ్ర-బంటుమిల్లి : అఖిలపక్ష ఆధ్వర్యంలో జీవో 1ను భోగిమంటల్లో వేసి శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి

బొల్లా వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టినాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కృష్ణ, మల్లేశ్వరం మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ కొండలరావు, వంగల రాజు, పెందురు కొండ, ఎండి అక్బర్, నాగిశెట్టి చంద్రశేఖర్, చొప్పా బాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లా వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజల్లో వచ్చే వ్యతిరేకతను తట్టుకోలేక ఈ జీఓని తీసుకొచ్చారని ఆయన అన్నారు. సీపీఎం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి మచ్చ తెచ్చే విధంగా ఈ జీఓ-1 ఉందని రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో బ్రిటిష్ పరిపాలనలో స్వతంత్ర పోరాటానికి వ్యతిరేకంగా ప్రజలు పాల్గొకుండా ఉండటం కోసం ఈ జీవోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఇప్పుడు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంకా ఆనాటి చట్టాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజాస్వామ్య వ్యవస్థకు సిగ్గుచేటు అని అన్నారు. రద్దు చేయకపోతే అఖిలపక్షం కమిటీ భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయించుకుంటుందని అన్నారు.

గ్రామాల్లో భోగి పండ్ల సందడి

విశాలాంధ్ర-కూచిపూడి : చిన్నారి బాలబాలికల కేరింతల మధ్య పెద్ద వాళ్ళ ఆనందోత్సాహాల నడుమ భోగి పళ్ళ వేడుకలు శనివారం సాయంత్రం ఉత్సాహంగా సాగాయి. గత రెండు సంవత్సరాలుగా కరోనా దెబ్బతో ఈ వేడుకలకు ఆసక్తి కనపరచని కుటుంబాలు ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండడంతో గ్రామాలలో సందడి అధికమైంది. ఇదే సందర్భంగా బొమ్మల కొలువులు, సంది గొబ్బెమ్మల పేరంటాలు విరివిగా నిర్వహించారు.అలాగే వైష్ణవాలయాలలో గోదాదేవి కళ్యాణ వేడుకలు కూడా జరిగాయి

దివిసీమలో పెద్ద ఎత్తున భోగిమంటలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో పెద్దఎత్తున భోగి మంటలు నిర్వహించారు. శనివారం భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామునే

నాలుగురోడ్ల కూడలి, పలు ప్రాంతాలలో పరిసర ప్రాంతాలలోని చెట్ల కొమ్మలు దుంగలతో పాటు, పనికిరాని వస్తువులతో పాటు పలు ఫర్నిచర్‌తో పాటు భోగి మంటలను వేశారు. బందలాయి చెరువులో యు.ఎస్.బి యూత్ ఆధ్వర్యంలో భోగిమంటలను యువత కేరింతలు కొడుతూ ఆనంద డోలికలలో భోగిమంటలు వేయగా, ఎస్.వి.ఎల్ విద్యాసంస్థలలో కర్పండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు భోగి మంటలు వేసి, మంటల పైగా యువత కేరింతలు కొడుతూ దూకడం వంటి విన్యాసాలను ఆనందంగా నిర్వహించారు.

మకరజ్యోతి దర్శనం

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని కోడూరు గ్రామంలో వేంచేసి యున్న అయ్యప్పస్వామి దేవస్థానంలో శనివారం మకరజ్యోతి ఉత్సవాన్ని నిర్వహించారు. కోట హరీష్‌బాబు దంపతులచే స్వామివారికి అభిషేకాలు చేసి ఆలయ ధర్మకర్త బడే భవన్నారాయణ ఇంటి వద్ద నుండి స్వామి వారి నగలు ఊరేగింపుతో గ్రామోత్సవం నిర్వహించి తదుపరి స్వామివారికి అలంకరించి ప్రత్యేక హారతులు ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరి శ్రీనివాసశర్మ కనుల పండుగగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

విశాలాంధ్ర-తిరువూరు: ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి జన్మదిన సందర్భంగా రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ రమణ మహర్షి ఆశ్రమంలో దివ్యాంగులు, అనాథలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బండి అంజన్ కుమార్, పరసా నెహ్రూ, ఎస్సీ సెల్ నాయకులు బివిఆర్, వాసం మురళి, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో వీవీ వినాయక్

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవాలని సినీ దర్శకుడు వివి. వినాయక్ అన్నారు. శనివారం స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ ప్రాంగణంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనల్లో దర్శకుడు వినాయక్ పాల్గొన్నారు. కొడాలి నానితో కలిసి, ప్రదర్శన ఆసక్తిగా తిలకించి, ఒంగోలు జాతి పశుపోషకులను అభినందించారు. అనంతరం జూనియర్ విభాగంలో నిర్వహించిన ప్రదర్శనల్లో విజేతలకు దర్శకుడు వినాయక్ బహుమతులను అందజేశారు. అనతరం అయన మాట్లాడుతూ గుడివాడలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకే సంక్రాంతి వేడుకలనీ, తెలుగు రాష్ట్రల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి వేడుకల్లో రావి వెంకటేశ్వరావు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలోని ప్రజలు అనందంగా భోగి, సంక్రాంతి పండుగలు జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే రావిః వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక టీడిపి కార్యాలయం వద్ద సంక్రాంతి

సంబరాలను రావి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి ,సునీత, సర్కార్, వసంతవాడ దుర్గారావు, ముల్లపూడి రమేష్‌చౌదరి, మజ్జాడ నాగరాజు, షరీఫ్, నెరసు కాశి, జబీన్ పాల్గొన్నారు.

స్టేడియం కార్మికులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఎన్‌టిఆర్ స్టేడియంలో పనిచేసే కార్మికులకు దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్‌కె మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే మహనీయుల స్ఫూర్తితో తమ పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ అనుసరిస్తు పేదలకు అనేక సేవా కార్యక్రమలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, చరణ్, మహమ్మద్ హుస్సేన్, సురేష్, పందిళ్ళ శీను, నాగసాయి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

'బరి'తెగింపు..!

విశాలాంధ్ర-పమిడిముక్కల: సంక్రాంతి వచ్చిందంటే చిన్నా పెద్దా తేడా లేకుండా కోడిపందేలకు సిద్ధమవుతారు. శనివారం భోగి కావడంతో ఈ సంవత్సరం ఒకరోజు ముందే బరులు సిద్ధమయ్యాయి. ఉమ్మడి కృష్ణాజిల్లా, గుంటూరు, గోదావరి జిల్లాతో పాటు కర్నూలు జిల్లా నుండి వచ్చిన పందేపు రాయుళ్ళకు వసతి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొందరి నేతలు అండ దండలతో బరులు సిద్ధమై ఉదయం 11 గంటలకి ఊపందుకున్నాయి. మండలంలో మంటాడ కపిళేశ్వరపురం మేడూరు, వీరంకిలాకు ముళ్ళపూడిలో పెద్ద బరులు ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో కాయ్ రాజా కాయ్, ముక్కాటలకు లైటింగ్ ఏర్పాటు చేశారు. వీటికి అద్దె లక్షల్లో పలుకుతోందని సమాచారం. పందేలకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవని నిర్వాహకులు ప్రచారం జరుగుతోంది.

దివిసీమలో పెద్ద ఎత్తున జూదక్రీడలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో పెద్ద ఎత్తున జూద క్రీడలు నిర్వహిస్తున్నారు. నిన్నటి వరకు జూదక్రీడలు వద్దు, సాంప్రదాయ క్రీడలే ముద్దు అంటూ పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చిన అధికారులు భోగి సంక్రాంతి కనుమ పర్వదినాలను పురస్కరించుకుని కోడికి కత్తికట్టి బరిలోకి దింపడం, గుండాట, పేకాట, వంటి జూద క్రీడలకు తెర తీయడం పరిపాటిగా మారింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఈ మూడు రోజుల మాత్రం పార్టీలు అన్నీ పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా జూద క్రీడలలో యువత నుండి వృద్ధుల వరకు చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా జూద క్రీడలలో పాల్గొంటున్నారు. గతంలో మారిన ప్రభుత్వాలు కూడా ఈ విధంగానే జూద క్రీడలను నిర్వహిస్తున్నారు. ఈ జూద క్రీడల వల్ల కోట్లది రూపాయిల నగదు, చేతులు మారుతుండగా, వేల సంఖ్యలో కోడి పుంజులు సైతం మృత్యవాత పడుతున్నాయి. ఈ జూద క్రీడలతో కొన్ని కుటుంబాలలోని బ్రతుకులు అస్తవ్యస్తంగా తయారవుతున్నాయి. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ ఒత్తిడో, అధికారులు ధన ధాహమో, ప్రజల తాకిడో, జూద క్రీడలను మాత్రం నిలువరించలేక పోతున్నారు.

కోడి కత్తి మాటున కోత ముక్క...

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కోడిపందాల మాటున పెద్దఎత్తున కోతముక్క నిర్వహణ కొనసాగింది. మండలంలోని విస్సన్నపేట, తెల్లదేవరపల్లి, వేమిరెడ్డిపల్లి, కలగర తదితర గ్రామాల్లో అధికారపార్టీ నేతలతో కలసి ప్రతిపక్షాల నేతలు పెద్దఎత్తున కోడిపందాలు, జూదం, పేకాట కొనసాగాయి. పుట్రేల, కొర్లమండ గ్రామాల్లో అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు పోటాపోటీగా వేరువేరుగా పందాల శిబిరాలు ఏర్పాటు చేసి, జూదం కొనసాగించారు. పెద్దఎత్తున పేదలను ఆకర్షించే దిశగా పందాలు, జూదాల దిశగా ఆకర్షించేందుకు నిర్వాహకులు శిబిరాల వద్ద బిరియానీ పాయింట్లు, విందు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విస్సన్నపేటలో షామియానా పందిళ్ళు, ఫ్లడ్‌లైట్ల వెలుగులో జూదక్రీడలను ఏర్పాటు చేయటంతోపాటు, మైక్ ఏర్పాటు చేసి, కోడిపందాలకు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించటం విశేషం. ఇక్కడ అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు నిర్వాహక పాత్ర పోషించటం, ఒక మండలస్థాయి పోలీసు అధికారి ఆధ్వర్యంలో పోలీసులే స్వయంగా హాజరై, ఈ క్రీడల్లో పాల్గొనటం గమనార్హం. మండలంలో భోగి పర్వదినాన్ని పలుచోట్ల గ్రామాల్లో భోగిమంటలు ఏర్పాటు చేసి, వేడుకలు జరుపుకున్నారు.

డోకిపర్రులో వైభవంగా గోదా కల్యాణం

విశాలాంధ్ర-డోకిపర్రు(గుడ్లవల్లేరు) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం రాత్రి గోదాదేవి కల్యాణం జరిగింది. కన్నుల పండువగా జరిగిన ఈ కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదాదేవి కల్యాణాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు పర్యవేక్షించి నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం ముద్రించిన క్యాలెండర్, డైరీని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి, పి.వి. సుబ్బారెడ్డి, సుమలత దంపతులతో పాటు కుటుంబసభ్యులు వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఆవిష్కరించారు. మహాక్షేత్రం లోగోను ఆవిష్కరించారు. కల్యాణం, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులతో పాటు పీ పీ రెడ్డి, రమ., పి. వీరారెడ్డి, విజయలక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ, పీ వీ సుబ్బారెడ్డి, సుమలత, ,నాగిరెడ్డి ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు, నగదు వితరణ

విశాలాంధ్ర-ఘంటసాల : పుట్టిన ఊరుకు రుణం తీర్చుకోవటం నా అదృష్టమని ఎల్‌సిఐఎఫ్ ఏరియా లీడర్ ఘట్టం లేని బాబురావు పేర్కొన్నారు. తన సొంత గ్రామం మండల పరిధిలోని గోగినేని పాలెంలో ప్రతి సంవత్సరం వృద్ధులకు వికలాంగులకు నూతన వస్త్రాలు, నగదు అందజేస్తున్నారు. 78 మందికి రూ 78 వేలు, వృద్ధులకు నూతన వస్త్రాలు రూ.వేయి, వికలాంగులకు ఐదుగురికి రూ.1500, రూ.7,500 మాజీ సర్పంచ్ అత్తలూరి గోపాలకృష్ణ అందజేశారు. ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ నేను బతికున్నంతకాలం ఇలాగే ప్రతి సంవత్సరం వృద్ధులకు, వికలాంగులకు నూతన వస్త్రాలతో పాటు నగదు కూడా అందించడం జరుగుతుందని, తన సొంత గ్రామానికి సేవ చేయటం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు 2008 నుంచి ఘట్టమనేని శేషయ్య, ఉమామహేశ్వర రావు, హనుమంతరావులా స్ఫూర్తితో సేవ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇదే కాకుండా హెల్త్ క్యాంపులు, ఐ క్యాంపులు, తెలంగాణలో చేయటంతో పాటు తన పుట్టినరోజు సందర్భంగా లక్ష మందికి భోజనాలు ప్రతి సంవత్సరం పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్టమనేని మారుతి, మాలెం పాటి కోటేశ్వరరావు, కొడాలి నాగమల్లేశ్వరరావు, అవనిగడ్డ నియోజవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కుంపటి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుంపటి శరత్, గ్రామ ప్రముఖులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సైకో జగన్ పాలన పోయి.. సైకిల్ పాలన రావాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : సైకో జగన్ పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ టి.డి.పి నేతలు దీనికి సంబంధించిన కరపత్రాలతో నినాదాలు చేశారు. శనివారం భోగి సందర్భంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జి.వో 1 కరప్రతాలను 8వ వార్డులో గల బస్‌స్టాండ్ సెంటర్ లో గల భోగి మంటలలో కరపత్రాలను దగ్ధం చేసి మాట్లాడారు. సైకో జగన్ పాలనపై ప్రజలు విసుకుపోయారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన రాష్ట్రంలో టి.డి.పి అధికారంలోని రావడం కాయం అని ప్రశ్నించే ప్రజల గొంతు నొక్కేందుకు తీసుకువచ్చిన చీకటి జి.వో ను దగ్ధం చేశారు. సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి అనే పోస్టర్స్ ని పట్టుకుని నినాదం చేశారు. ఈ జి.వో ను రాష్ట్ర హైకోర్ట్ సస్పెండ్ చేసిందని, కోర్టులో ఎన్ని పర్యాయాలు కోర్టు మొట్టికాయలు వేసినా, జగన్ ప్రభుత్వానికి స్పందన లేకా అలవాటుగా మారిపోయిందన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుందని, దళితులపై దాడులు పెరుగుతున్నాయని కొల్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పీకనొక్కేందుకే జీఓ-1

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(ఇబ్రహీంపట్నం) : ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా తెచ్చిన జీవోనెం.1 సమస్యలను పాలకులకు మొరపెట్టుకునే అవకాశం కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కుల పీక నొక్కడమేనని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. అత్యంత ప్రమాదకర జీవోనెం.1 తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ భోగి మంటల్లో దహనం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం తెల్లవాజుమున ఇబ్రహీంపట్నం సీపీఐ కార్యాలయం వద్ద వేసిన భోగి మంటల్లో జీవోనెం.1 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను నష్టపరిచే జీవోలను గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర హైకోర్టు కొట్టివేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు షాక్ ఇచ్చినా తన తీరును ఏమాత్రం మార్చుకోకుండా మరల ఈ సంవత్సరం ఆరంభంలోనే ఈ చీకటి జీవోను తీసుకువచ్చిందని విమర్శించారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, న్యావాదులు, ప్రజాస్వామికవాదులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించటం జరిగిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈ జీవోనెం.1ను రద్దు చేయాలని హైకోర్టులో పిల్ వేయటం, ఈ పిల్‌ను స్వీకరించిన హైకోర్టు వెంటనే విచారించి ఆ జీవోను సస్పెండ్ చేయడంతో రాష్ట్ర ప్రజలంతా స్వేచ్ఛగా గాలిపీల్చుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞతతో ఆ చీకటి జీవోను తనంతటతానే విరమించుకుంటే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు సీహెచ్.దుర్గాకోటేశ్వరరావు, టి.మహేష్, గార్గి, మేఘనాక్రాంతి, రితిక, నోనిత, ఆషా, లిఖిత, కీర్తన తదితరులు పాల్గొన్నారు. కోటేశ్వరరావు మనుమరాండ్రు రంగు రంగుల పూలతో రంగులతో సుత్తి కొడవలి సీపీఐ ఉర్తులను ముగ్గలతో అందంగా తీర్చిదిద్దారు.

సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజాస్వామిక హక్కులను కాలరాసే జీవో నెం.1 ప్రతులను దాసరిభవన్ వద్ద సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వ ర్యంలో శనివారం తెల్లవారుజామున భోగిమంటల్లో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ ప్రజాస్వా మ్యాన్ని కూనీ చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్య లపై ఆందోళనలు అణిచివేసేందుకు జగన్ ప్రభుత్వం ఆంక్షలతో నిర్బంధాలు కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రతి పక్షాలు ఏ కార్యక్రమం నిర్వహించా లన్నా ముందుగా గృహనిర్బంధాలు చేస్తూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తోందన్నారు. నియంతృత్వంతో ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి విధానాలతో తీసుకువచ్చిన జీవో నెం.1ను హైకోర్టు సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. అదే గనుక గత ప్రభుత్వం ఇటువంటి జీఓ తీసుకొచ్చివుంటే జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర, పాదయాత్రల ద్వారా వేల కిలోమీటర్లు నడిచి ఉండేవారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, కె.వి.భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివ రావు, కార్యవర్గ సభ్యులు డి.వి. రమణబాబు, సంగుల పేరయ్య, కొట్టు రమణారావు, తూనం వీరయ్య, సువర్ణకంటి శ్రీధర్, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్.కె.నజీర్, డివిజన్‌ల కార్యదర్శులు అంబడిపూడి మోహన్ కుమార్, కాళ్ళ చిన్నప్ప, మన్నం సుబ్బయ్య, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవింద రాజులు, బెవర శ్రీనివాసరావు, కాళ్ళ విజయ్, దొడ్డా కుమార్, లాల్ మోహన్, పంచదార్ల విజయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జి.ఓబులేసు, ఎం.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతునొక్కే... జీవో నెంబర్-1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టకుండా ప్రతిపక్షాల గొంతునొక్కే జీవో నెంబర్-1 రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటేశ్వరనగర్ లో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జీవో ప్రతులను తగలబెట్టారు. రాజకీయ పార్టీలు నిర్వహించుకునే సభలు, సమావేశాలపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య అన్నారు. కల్లబొల్లి మాటలతో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ప్రజల కష్టాలు తీరుస్తానని, ప్రజారంజక పాలన అందిస్తానని నమ్మబలికిన జగన్మోహన్ రెడ్డి బస్ చార్జీలు, కరెంట్ బిల్లులు పెంచి అమాయకపు ప్రజలపై అదనపు భారం మోపారని విమర్శించారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారిందని, ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు అన్న భయంతోనే ప్రతిపక్షాల నోరు నొక్కేందుకే సభలు, సమావేశాలు నిర్వహించుకోవడంపై జగన్ రెడ్డి ఆంక్షలు విధించారని కృష్ణయ్య పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, జీవో నెంబర్ వన్ రద్దు చేసి, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను పరిరక్షించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, పైడిపల్లి రవి, ముండ్లపాటి నరసింహం, మారెపోగు పుల్లయ్య, రైతు నాయకులు పాల్గొన్నారు.

ఏకొండూరులో...

రాష్టంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరినుండి ప్రతిపక్ష పార్టీలు లేకుండా తమ పార్టీ మాత్రమే ఈ రాష్టంలో ఉండాలని దుర్బుద్ధితో ముఖ్య మంత్రి వ్యవహారిస్తున్నారని అది మంచిది కాదని సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఓ-1ని రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు శనివారం తెల్లవారు ఝామును సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జీఓ-1ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ కాపీలు మండలంలోని దీప్లానగర్. చైతన్య నగర్. మత్రీయ తండాలలో భోగ మంటలలో దహనం చేశారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ-1 ఇప్పటిది కాదని బ్రిటీష్ కాలంనాటిదని, జీఓ-1తో ఈ రాష్టంలో ప్రతిపక్ష పార్టీలు పబ్లిక్ ప్రాంతాలలో సభలు. సమావేశాలు. ర్యాలీలు. జరుపుకోటానికి వీలు లేకుండా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఇది రాజ్యాంగం మనకు కల్పించిన వాక్ స్వతంత్ర హక్కును కాలరాయ టామేనని అటువంటి ప్రమాదకరమైన జీఓ-1 వెంటనే రద్దుచేయాలని డేవిడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ రాములు ముచ్చింతల వెంకటేశ్వరరావు. చిట్టీమ్మ. బి మంగమ్మ బి శిరోమణి బి రాము బి తిరుపతిరావు బొడ మంగమ్మ బానావతు చంటి భూక్యా కృష్ణవేణి బి. కళ్యాణి బానావతు లవ్యూ. బి. బాలాజీ. తదితరులు పాల్గొన్నారు

విజయవాడ నగరంలో భోగిమంటల్లో జీఓ-1 కాఫీలు దహనం

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్ర వ్యాప్తంగా పనికిరాని వస్తువులను, వ్యర్థాలను భోగి మంటల్లో తగులబెట్టే రోజున చీకటి జీవోనెం.1 కాపీలను దహనం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విజయవాడలోని పలు డివిజన్‌లో శనివారం భోగిమంటల్లో సీపీఐ నాయకులు జీవోనెం.1 దహనం చేసే కార్యక్రమం నిర్వహించారు. పటమటలంక 9, 14 డివిజన్‌లలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, మహిళా సమాఖ్య నాయకురాలు లంక నాగమణి, సీపీఐ 9వ డివిజన్ కార్యదర్శి లంక ప్రసాద్, పోనమల యేసు, నడకుదిటి అంకరాజు, బొమ్మిడి రవి, కుచ్చు అనిత, మల్లేశ్వరి, లంక ఆదర్శ, అమ్మాజీ, యోగశ్రీ, వికాస్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

18వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో చలసాని నగర్‌లోని కామ్రేడ్ సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద జీవోనెం.1 కాపీలను శనివారం భోగి మంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్, సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, కోశాధికారి పాశం ఆంజనేయులు, 17వ డివిజన్ సహాయ కార్యదర్శి గంగవరప వెంకట కొండారెడ్డి, సీనియర్ నాయకులు జల్లి చిన్నారావు, షేక్.నజీర్, వేముల శ్రీను, మహంకాళి, జగన్నాధం, స్థానిక పార్టీ నాయకులు గంజా గోపాలం, షేక్.బాబూలాల్, దారా మల్లేశ్వరరావు, ఉస్తేల రాహేల్‌బాబు, దారా దాసు, జల్లి బాబు, దాసరి బాబు, చలసాని నగర్ ఆటోరిక్షా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చీకుర్తి కేశవ నారాయణ, మేడెబోయిన వెంగళరావు, మాలపోలు మురళిలతో పాటు పార్టీ సభ్యులు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

53వ డివిజన్‌లో నవయుధా నాట్య మండలి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, 53వ డివిజన్ కార్యదర్శి బియ్యపు కృష్ణారావు, సహాయ కార్యదర్శి అజయ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పొట్టూరు చిన్న తదితరులు పాల్గొన్నారు. 58వ డివిజన్ సింగ్‌నగర్‌లోని జరిగిన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కే.వి.భాస్కరరావు, డివిజన్ కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి ఎం.గురున్నాధం, కె.రాము, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ 45వ డివిజన్ ఆధ్వర్యంలో రోటరీ నగర్ కబేళా సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ 45వ డివిజన్ నాయకులు పంచదార్ల దుర్గాంబ, అంజూరి సూరిబాబు, పడాల తవుడమ్మ, పి.విజయ్, అప్పికొండ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 48వ డివిజన్‌లో ఉప్పలపాటి రామచంద్రరాజు భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో విజయవాడ నగర యువజన సమాఖ్య కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కాళ్ల విజయ్, లాల్ మోహన్, కె.రామీనాయుడు, కొరగంజి శ్రీను, ఆర్.చరణ్, బి.ప్రవీణ్‌లతో పాటు స్థానిక యువకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

30వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 30వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామ మహిళలు శనివారం పాల్గొన్నారు.30వ రోజున రిలే నిరాహార దీక్షలో అద్దంకి నాగమ్మ, మాతంగి వెంకట్ రావమ్మ, ఏపూరి బుజ్జి,షేక్ మహబూబ్ సుభాని,వాసిరెడ్డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

జీఓ-1 ప్రతులను భోగి మంటలలో కాల్చిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బ్రిటీష్ వారి కాలం నాటి చట్టం అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీ వారిని ప్రజల వద్దకు వెళ్లకుండా చేద్దాం అని తెచ్చిన జీవో నెం వన్ ప్రతులను పట్టణంలో బంగారు కోట్ల సెంటర్ నందు తె.దే.పా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) భోగి మంటలలో త గల పెట్టారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పరిపాలన సాగుతుందన్నారు.వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నెం: 1 ను రాష్ట్రమంతటా భోగిమంటల్లో తగలబెట్టారన్నారు. బ్రిటీష్ పరిపాలనలో కూడా ఈ విధంగా చేసినట్లయితే మన దేశానికి స్వతంత్రం వచ్చేది కాదన్నారు.ఈ రాష్ట్రం బాగుపడాలంటే రాష్ట్రంలో సైకో పరిపాలన పోయి సైకిల్ పరిపాలన మన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు, గింజుపల్లి రమేష్, కానూరి కిశోర్, కర్రి చిన్న, కల్యాణం మురళి వార్డు కౌన్సిలర్ లు కన్నేబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, సంగెపు బుజ్జబాబు,సామినేని మనోహర్, కర్ల జోజి, మెడక కోటేశ్వరరావు,మారేపల్లి శౌరి, మీసాల బాబ్జీ, మల్లెల కొండ, షేక్ మదార్,మారేపల్లి బాషా, షేక్ అన్వర్, పున్న ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల ఫోటోలతో ఉచితంగా క్యాలెండర్లు

విశాలాంధ్ర-విజయవాడ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు వినియోగదారులకు 2023 క్యాలెండర్‌ను కస్టమర్లు, వారి కుటుంబ సభ్యుల ఫోటోలతో రూపొందించి ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని మేనేజర్ కె.వెంకటప్పయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్‌పేటలోని పైలెట్ సర్వీస్‌స్టేషన్‌లో పెట్రోల్ బంక్‌కు వచ్చి ఫోటో దిగి వారి వారి ఫోటోలతో కలర్‌ఫుల్ క్యాలెండర్‌ను పొందవచ్చని పేర్కొన్నారు.

చిన్ని కృష్ణుని భక్త బృందం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : భోగి పండుగల పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్ని కృష్ణుని భక్త బృందం రూపొందించిన 2023 క్యాలెండర్, డైరీలను మాజీ కార్పొరేటర్ ఇజ్జాడ లక్ష్మి, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అప్పురబోతు రాము, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకా రావు, టీడీపీ 6వ డివిజన్ అధ్యక్షులు పడాల.గంగాధర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విశాలాంధ్ర సమీపంలోని బ్రహ్మానందరెడ్డి నగర్ 6వ డివిజన్‌లో శనివారం జరిగింది. పడాల. నాగు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ 24వ డివిజన్ కార్యదర్శి ముగడ కరుణాకర్, 6వ డివిజన్ నాయకులు ఎస్.పాపినాయుడు, 7వ డివిజన్ నాయకులు విజయ్, సిర.సూర్యనారాయణ, పిట్టల గోవింద్, సిర.ప్రసాద్, గొలగాని నాగరాజు, ఆర్‌ఏ.నాయుడు, స్థానిక నాయకులు మరిపి వెంకట జోగేశ్వరరావు, వద్ది.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు శ్రీకృష్ణుని ప్రసాదం పంపిణీ చేశారు.

ఎల్ వి ప్రసాద్ నేత్రనిధికి భానుమతి నేత్రాల దానం

విశాలాంధ్ర-విజయవాడ : వృద్ధాప్య అనారోగ్యంతో మరణించిన సీపీఐ నాయకులు తాతినేని భానుమతి అంతిమయాత్ర అంత్యక్రియలు శనివారం పోరంకి గ్రామంలో నిర్వహించారు. కాగా నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకులు మోతుకూరి అరుణకుమార్ నేత్రదాన ఆవశ్యకతను కుటుంబ సభ్యులకు వివరించగా భానుమతి నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ నేత్రనిధి కేంద్రం వారికి లయన్స్ విజయవాడ విఆర్‌కే నగర్ వాణిజ్య క్లబ్ వారి సహకారంతో అందజేశారు. మరణవార్త తెలిసిన వెంటనే పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు భానుమతి భౌతికదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తెదేపా నాయకులు అనుమోలు ప్రభాకర్ అధ్యక్షతన భానుమతి సంతాపసభ నిర్వహించి పార్టీకి, గ్రామానికి వారి కుటుంబం చేసిన సేవలను కొనియాడారు. సీపీఐ సీనియర్ నాయకులు వెలగపూడి ఆజాద్, పార్టీ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావులు ఆమె భౌతికదేహంపై ఎర్రజెండా కప్పి, పూలదండలు ఉంచారు. మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్, సీపీఐ నియోజక వర్గ నాయకులు టి తాతయ్య, మేరుగు విజయ్ కుమార్, మున్నంగి నరసింహారావు, అరుణకుమార్,వి బాలస్వామి, పరిమి విల్సన్, కాకర్ల చంద్రం, సీనియర్ నాయకులు మోతుకూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. భానుమతి కుమారుడు రమేష్ ఇతర కుటుంబ సభ్యులకు నేత్రదాన ప్రశంసాపత్రం అందజేశారు. దీని ద్వారా ఇద్దరు అంధులకు చూపు వచ్చే అవకాశం ఉంటుంది.

అన్నదానంకు అంకమ్మ తల్లి వెండి తాపడంకు రూ. 15 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు పెనుగంచిప్రోలు గ్రామ వాస్తవ్యులు శ్రీ గరికపాటి శ్రీనివాసరావు మాధవి దంపతుల కుమార్తె నిఖిత భాను శాశ్వత అన్నదానమునకు పదివేల రూపాయలు శ్రీ అంకమ్మ వారి వెండి తాపడం తయారు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ జె ఎస్ వి ప్రసాద్ చేతుల మీదుగా విరాళముగా అందజేసినారు వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి శేష వస్త్రం తీర్థ ప్రసాదములు అందజేసినారు.